W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-08-2025



### ఆదర్శమండలంగా తీర్చిదిద్దిన మహానేత యన్టీఆర్

దమ్మపేట మండలాన్ని ఆనాడు మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో నే ఆదర్శ మండలంగా తీర్చిదిద్ది ,ప్రకటించిన ఘనత మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు కే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.



## పరవళ్ళు తొక్కిన పాలేరు జలాశయం

### రిజర్వాయర్ కు భారీగా వరద

పాలేరు జలాశయం పరవళ్ళు తొక్కుతోంది. సోమవారం అర్ధరాత్రి కురిసిన వానా బీభత్సవానికి ఎగువ నుంచి పాలేరు జలాశయంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నాయి. ఉర్లుగొండ ఏరు నుంచి, కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం, చౌటపల్లి, గైగొళ్ళపల్లి, కొత్తూరు ఎగువ ప్రాంతం నుంచి 10వేలకు పైగా క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయంకు వచ్చి చేరుతున్నాయి.



## శంకుస్థాపన చేశారు! పనులు మరిచారు..!

### నెలలు గడిచిన పనిని ప్రారంభించని వైనం

సీసీ రోడ్డు నిర్మాణ పనికి మంది మార్బలం తోటి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హట్టహాసంగా శంకుస్థాపన చేశారు. కానీ పనిని ప్రారంభించటం మరిచారని ప్రజలు నాయకులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పడమట నర్సాపురం కాలనీలో సంఘం నాగరాజు ఇంటి వద్ద నుండి మాలోత్ బద్రు ఇంటి వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి ఐదు లక్షల అంచనా విలువతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరి చేశారు.




# జలదిగ్బంధంలో జీళ్ళ చెరువు







### అర్ధరాత్రి వరద బీభత్సం

- పరవళ్ళు తొక్కిన చెరువులు.. చెరువుకు గండి పెట్టిన కాంగ్రెస్ నాయకులు
- రహదారులపై పారుతున్న వరద నీరు.. రాకపోకలు బంద్
- జలమయమైన ఇండ్లు..తీవ్ర ఇబ్బందులు పడిన నిరుపేదలు
- నీటి పాలైన పంటలు.. పంటలను పరిశీలించిన అగ్రికల్చర్ అధికారులు

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో వర్షం అర్ధరాత్రి బీభత్సం సృష్టించింది. సోమవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. రాత్రి 11గంటలకు ప్రారంభమైన అతి భారీ వర్షం రాత్రి ఒంటిగంట వరకు విరామం దంచి కొట్టింది. దీంతో గ్రామంలోని ఊరచెరువు(పెద్ద చెరువు)కు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలుగు పొంగిపోర్లుతుంది. ఎప్పడూ లేనంతగా సోమవారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఎగువ నుంచి భారీగా వరద చెరువుకు వచ్చి చేరడంతో అతి పెద్ద చెరువు అయిన ఊరు చెరువు అలుగు పొంగిపోర్లుతుంది.

### ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగులు

జీళ్ళచెరువు గ్రామంలో ఊరచెరువు, కొండలమ్మ చెరువు అలుగు పై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జీళ్ళచెరువు -చేగొమ్మ, జీళ్ళచెరువు- కొండాపురం రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పంచాయతీ కార్యదర్శి రాజేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగు ప్రాంతంలో ప్రజలు ఎవరు రోడ్డు దాటకుండా తమ సిబ్బందిని ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# శంకుస్థాపన చేశారు! పనులు మరిచారు!

## నెలలు గడిచిన పనిని ప్రారంభించని వైనం.. అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





**జూలూరుపాడు ఆగస్టు 12, (మహా):** సీసీ రోడ్డు నిర్మాణ పనికి మంది మార్బలం తోటి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హట్టహాసంగా శంకుస్థాపన చేశారు. కానీ పనిని ప్రారంభించటం మరిచారని ప్రజలు నాయకులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పడమట నర్సాపురం కాలనీలో సంఘం నాగరాజు ఇంటి వద్ద నుండి మాలోత్ బద్రు ఇంటి వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి ఐదు లక్షల అంచనా విలువతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరి చేశారు. అట్టి పనికి 03-12-2024 న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక నాయకులతో కలసి ఘనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం నేటికీ సుమారు ఎనిమిది నెలలు గడిచిన సీసీ రోడ్డు పనులను ఇంతవరకు ఎవరు ప్రారంభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సరిగా లేకపోవడం వలన వరద నీరు ఇండ్లలోకి చేరి నాన్న అవస్థలు పడవలసి వస్తుందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సిసి రోడ్డు పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని అధికారులను, నాయకులను వారు కోరుతున్నారు.

## రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**సత్తుపల్లి, ఆగస్టు 12:** మహా: మండల పరిధిలోని రైతులు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది వయసు18 నుండి59 సంవత్సరాల మధ్య ఉన్నవారు రైతు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వై.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో నూతనంగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు సుమారు 301 మంది ఉన్నారని, గతంలో పట్టాదారు పాస్ పుస్తకం కలిగి రైతు బీమాకు దరఖాస్తులు ఇవ్వని రైతులు 452 మంది ఉన్నారని సత్తుపల్లి మండలంలో మొత్తం 753 మంది రైతులు ఉన్నారని తెలిపారు. రైతు బీమా పథకానికి 13/8/25 బుధవారం చివరి తేదీ కావడంతో రైతులు తమ క్లస్టర్ లోని వ్యవసాయ విస్తరణ అధికారికి రైతు బీమా దరఖాస్తు ఇవ్వాలని కోరారు. భూ భారతి పోర్టల్ ద్వారా 5 జూన్ 2025 లోపు పట్టాదారు పాస్ పుస్తకం పొంది 18 నుండి 59 సంవత్సరాలు లోపు ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య 97 మంది లబ్దిదారులకు ముప్పై మూడు లక్షల పది వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, బోడ మంగీలాల్, మధురెడ్డి, సంజయ్, సరిత, భూక్యా శంకర్ సర్దార్, కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, రాందాస్, బానోత్ రవి, మాజీ ఎంపీటీసీ శంకర్, ఈశ్వర్, నవీన్, హనుమంతు, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నగేష్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**సత్తుపల్లి,ఆగస్టు12:మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నగేష్ గత గురువారం ఆకస్మికంగా మరణించాడు. ఆ సమయంలో ఢిల్లీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో మంగళవారం నగేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ విషయాల్లో చురుకుగా వ్యవహరించే నగేష్ మరణం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, నరుకుళ్ళ అప్పారావు, నరుకుళ్ళ రవి, కడారి మదీనా,మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, పాలకుర్తి మణి బాబు తదితరులు పాల్గొన్నారు.





# సర్వీస్ టూ వనదేవత

## కలెక్టర్ జితేష్ స్పెషల్ ఫోకస్

- చెట్లకు మేకులు కొట్టొద్దు తీగలు చుట్టొద్దు
- కలెక్టర్ ఆదేశాలు అమలు చేస్తున్న అధికారులు

**జూలూరుపాడు, ఆగస్టు 12, (మహా):** చెట్లకు తీగలు చుట్టడం, మేకులు కొట్టడం వల్ల చెట్ల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతోంది. తీగలు కట్టిన చోట గాట్లు పడి, ఎదుగుదల లేక ఒక్కోసారి గాలి దుమారానికి విరిగి పడే ప్రమాదం ఉంది. చెట్లకు పెద్ద పెద్ద ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయటంతో గాలులకు రోడ్డుపై పడిపోతూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీటన్నింటిని నిలుపుదల చేయుటకు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వృక్షాలకు ఉన్న ప్రకటన బోర్డులు, తొలగించడానికి "సర్వీస్ టూ వనదేవత " పేరిట వృక్షాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. చెట్లకు ఉన్న తీగలు, మేకులు తక్షణం తొలగించాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. దానిలో భాగంగా జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పంచాయతీ వర్కర్లు వినోబానగర్, సాయిరాం తండా, పడమటి నర్సాపురం గ్రామాలలో రోడ్డు పక్కన చెట్లకు ఉన్న తీగలు, మేకులను తొలగించారు. ఈ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేసి తమ కార్యాలయం గ్రూపుల్లో ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమస్య పునరావృతమైతే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. రోడ్డుపక్కన వృక్షాలపై పంచాయతీ సిబ్బంది, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయనున్నారు.



# హాఫ్ టైప్ మొక్కలు తొలిగిస్తున్న పామాయిల్ రైతులు

## విజ్ఞప్తులతో ప్రభుత్వం పై విసుగు... పట్టించుకోని ఆయిల్ ఫెడ్ ,ప్రభుత్వం

## ధనంతో పాటుగా కాలాన్ని వృధా చేసుకున్నామంటూ రైతుల గోడు



**దమ్మపేట ,ఆగస్టు 12 మహా :** అధిక దిగుబడులు సాదిస్తూ ,ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంటూ ,జీవన స్తితి గతులను ఆర్ధికంగా బలోపేతం చేసుకునేందుకు వనరుగా పెంచుకున్న పామాయిల్ మొక్కలను నేడు కూకటి వేళ్ళతో తొలగించేందుకు పామాయిల్ రైతులు సిద్దం అయ్యారు. ఏకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని పలు ప్రాంత రైతులు తమ తోటల్లో నిర్జీవంగా పడి ఉన్న ,కాపుకు పనికిరాని పామాయిల్ మొక్కలను జెసిబీల సహాయం తో తొలగించే కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా మండలంలోని జగ్గారం పంచాయతీ లో మడిచి బాలరాజు అనే గిరిజన రైతు ఆవేధన మాటలతో చెప్ప లేనిది. అదేవిధంగా దమ్మపేట పట్టణానికి చెందిన బచ్చు విధమైన రభద్రరావు కూడా తన పామాయిల్ మొక్కలను తొలగిస్తూ తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. మంగళవారం పామాయిల్ మొక్కలను తొలగిస్తున్న వీడియోలు ,ఫోటోలు సోషల్ మీడియాలో చెక్కరలు కొడుతూ వైరల్ గా మారాయి.



గొడ్డలి వేటుకునేలకొరిగిన గిరిజన రైతు పామాయిల్ చెట్టు :

తొమ్మిదేండ్లు కంటికి రెప్పలా కాపాడుకుంటూ చిన్న పిల్లలను పోషించిన తీరులో పామాయిల్ మొక్కలను పెంచి పోషించిన బాలరాజు గూడెం కు చెందిన గిరిజన రైతు మడివి బాలరాజు విసుగు చెంది ,గొడ్డలితో మొక్కలను నరికేసిన తీరు చూస్తే అక్కడి రైతులకే కాదు ,సోషల్ మీడియాలో వీక్షించిన ప్రతి వారు కన్నీటి పర్యాంతమయ్యారంటే అతిశయోక్తి లేదు. ఇటువంటి పరిస్థితి ఒక బాలరాజు కే కాదు , గత 2021 నుండి 2025 మద్య లో ఈ ప్రాంతంలో దాదాపుగా 4000 మంది రైతులు షుమారుగా 30,000 ఎకరాల్లో పామాయిల్ సాగు కు శ్రీకారం చుట్టారు. వారిలో కూడా వేల మంది గిరిజన రైతులు హాఫ్ టైప్ మొక్కలతో విసిగిపోతూ విస్తూ పొందారు. రాబోవు రోజుల్లో ఎన్ని వందల ఎకరాల్లో ఎన్ని వేలమంది రైతులు కాపుకురాని ,నిర్జీవంగా పడి ఉన్న మొక్కలను తొలగించాల్సి ఉంటుందో తెలియని పరిస్థితి దాపురించింది.

### పశ్నించినా ఫలితం లేదాయే

తాము పెంచిన పామాయిల్ తోటల్లోకి దొంగలు చొరబడినట్లు , మంచి నాణ్యతగల మొక్కలతో బాటుగా ,కాపుకురాని నిర్జీవ మొక్కలు వచ్చాయని ,వాటివలన రైతుకు ఎటువంటి మేలు జరగకపోగా ,నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని సంబందించిన శాఖా అధికారులకు ,ప్రభుత్వ పాలకులకు , సంస్థలకు రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికి ప్రయోజనం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి వ్యక్తి లా కాకుండా పామాయిల్ గ్రోవర్స్ అసోసియేషన్ అనే ఒక రిజిస్ట్రేషన్ సంఘం ద్వారా కూడా రాష్ట్ర స్థాయి అధికారులకు ,మంత్రులకు ,కమీషనర్లకు తదితర విభాగాల ఉన్నత స్థాయి వర్గాలకు పలుమార్లు వినతులు సమర్పించారు. ఈసమంతైనా స్పందన లేక పోగా కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు తమ గోడు వినిపిస్తున్నారు.

### హాఫ్ టైప్ మొక్కలతో నష్టం

పామాయిల్ తోటలో దాదాపుగా వెయ్యి మొక్కలుంటే వాటిలో 200 వరకు హాఫ్ టైప్ మొక్కలు పెరుగుతుంటే...ఎదిగే మొక్కలు సకాలంలో ఎదగలేక ,సరైన దిగుబడులు రాక రైతులు అనేక విదాలుగా ఆర్ధికంగా నష్టపోతున్నారు. హాఫ్ టైప్ మొక్కలలో దిగుబడి వస్తుందని ,అవి హాఫ్ టైప్ అని తెలియక సంవత్సారాలు కాలంపాటు మందులు ,పోషణ చేస్తూ రైతాంగం తీవ్రంగా నష్టపోయింది.తీరా అవి పంట దిగుబడి నివ్వవని తెలవడంతో పెంచిన చేతులతోనే తుంచేయాలంటే చేతులు రావడం లేదని రైతులు దిగులు చెందుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ,పాలకులు ,ఆయిల్ ఫెడ్ అధికారులు స్పందించాలని ,లేని పక్షంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరింతగా హాఫ్ టైప్ మొక్కలను నేలమట్టం చేస్తూ ,రైతులలో వ్యతిరేక భావాన్ని పొందుతారని ఆయిల్ ఫామ్ గ్రోవర్స్ సొసైటి అద్యక్షులు ఉమా మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కొక్కరపాటి పుల్లయ్య ,చెలికాని సూరిబాబు , ఆదివాసి గిరిజన రైతు కారం శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# లైఫ్ కేర్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సత్తుపల్లి, ఆగస్టు 12: మహా:** సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో నిర్మించిన లైఫ్ కేర్ ఆసుపత్రిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ కాశీం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యుడిని నారాయణుడుతో పోల్చిన ఉపమానాన్ని గుర్తు చేసుకుని వైద్యాన్ని కేవలం ధనార్జనకే కాకుండా మానవతా విలువలు మెరుగుపడే విధంగా వైద్య సేవలు అందించాలని మంత్రి డాక్టర్ కాసింను కోరారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నతమైన గౌరవం వైద్య వృత్తికే దక్కుతుందని అటువంటి గౌరవప్రదమైన వృత్తిని చేపట్టినందుకు డాక్టర్ ఖాసీంకు శుభాకాంక్షలు తెలిపారు. సేవాగుణంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చలగళ్ల నరసింహారావు, కమల్ పాషా, కుమారి, భరత్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, ఆగస్టు 12: మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం నర్సింగ్ కళాశాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన జన్మదిన వేడుకలకు సమయభావంతో ఎమ్మెల్యే హాజరు కాలేకపోయారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నర్సింగ్ కళాశాల విద్యార్థులను,అధ్యాపకులను నొప్పించకుండా మంగళవారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ దంపతులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరుకుళ్ళ అప్పారావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కుమారి, కమల్ పాషా, నరుకుళ్ళ రవి, మారోజు నాగేశ్వరరావు, తాళ్ల రమేష్ , కళాశాల సిబ్బంది, విద్యార్థులు,పలువురు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు



**జూలూరుపాడు, ఆగస్టు 12, (మహా):** నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాంద్ పాషా ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భవించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్పూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పవన్, సాయి ధనుష్, రామ్ చరణ్, నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన బీజేపీ తిరంగా యాత్ర

**నేలకొండపల్లి, ఆగస్టు 12 మహా:** స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన హార్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతమైంది. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్యక్షతన పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండా చేత పట్టుకుని వందేమాతరం నినాదాలతో ర్యాలీలో హోరెత్తించారు. పట్టణంలోని పుర వీధులలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడారు.. సింధూర్ అబండ విజయం తరువాత దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకం తో దేశ భక్తి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.





సాయుధ దళాల ధైర్య సాహసాలు, ప్రజల ఆకాంక్షలతో సింధూర్ గొప్ప విజయం సాధించిందని అన్నారు. హార్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాగర్తి సుధాకర్, మల్లికార్జున్ ,రవికుమార్, మన్నె కృష్ణారావు. మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, షర్ఫుద్దున్, పి.దివాకర్, కొండా హర్ష, చక్రపాణి, శేషగిరి, లక్ష్మినారాయణ, కట్టా అప్పారావు. ఉదయ్. ఎలిగేటి గిరి, సూరిబాబు, క్రాంతి, కల్యాణం నాగేశ్వరరావు. రమేష్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాట్లులో నిర్లక్ష్యం సహించేది లేదు

**నేలకొండపల్లి, ఆగస్టు 12 మహా:** అవెన్యూ ప్లాంటేషన్ పనులలో నిర్లక్ష్యం ను సహించేది లేదని డీఆర్డీఓ అడిషనల్ పీడీ శిరిషా హెచ్చరించారు. మండలం లోని రాజేశ్వరపురం, అమ్మగూడెం



పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...జిల్లా లోని అన్ని పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా మొక్కలు నాటే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతీ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది. లేదని హెచ్చరించారు. ప్రతీ పంచాయతీ పచ్చటి తోరణాలు మాదిరిగానే –రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. ప్రతీ మొక్క కు లెక్క ఖచ్చితంగా ఉండాలని సూచించారు. జిల్లాను ఆదర్శంగా ఉండేలా లి మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ప్రతీ పంచాయతీ కి ఇచ్చిన లక్ష్యం ను నెరవేర్చాలని సూచించారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని రక్షించేందుకు వెంటనే కంచె ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నేలకొండపల్లి మండలం కు ఇచ్చిన టార్గెట్ 70 వేల మొక్కలను నాటాలని సూచించారు. వాటిలో 15 వేల అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు, 7,100 మొక్కలు రీప్లేస్మెంట్ మొక్కలను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అవెన్యూ ప్లాంటేషన్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ జీ. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**టేకులపల్లి - మహా:** మండల కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే



షాహిద్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ హాజరైయ్యారు, అనంతరం రామచందర్ ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు సుందర్ పల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ సమావేశంలో షాహిద్ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. ఈ వేడుకలల్లో ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు గూగులోత్ సోనీ దేవ, ఐత శ్రీరాములు,శ్రీను, భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం

**సత్తుపల్లి, ఆగస్టు12: మహా:** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఐక్య ఉద్యమమే మార్గం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.



మంగళవారం కాకర్లపల్లి లో తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి మండల మహాసభ బాల బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది.మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగం కార్పొరేటీకరణ కు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఆగస్టు 13 క్విట్ కార్పొరేట్ నినాదం తో దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు రైతుల నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగు భూములుకు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్, సీతమ్మ బ్యారేజ్ నిర్మాణం పూర్తి చేయుటకు అవసరమైన 24 వేల కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి సత్వరమే పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలు రైతులను మరణశయం వైపు నెట్టుతున్నాయి అని సమస్యల పరిష్కారం ఉద్యమంలో రైతులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, జాజిరి శ్రీనివాసరావు,రావుల రాజబాబు, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుంబూరు మహేశ్వర రెడ్డి , మోరంపూడి పాండురంగారావు, జాజిరి జ్యోతి, కె సర్వేశ్వరరావు తదితరులు ప్రసంగించారు

# ఆరోగ్య వైద్య శిబిరం

**చింతకాని, ఆగస్టు 12 (మహ):** చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లచ్చగూడెం మరియు నేరడ సీతంపేట గ్రామంలో చింతకాని వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య వైద్య శిబిరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య శాఖ మరియు పంచాయతీ శాఖ ఆద్వర్యం లో ఇంటింటి సర్వే చేసి దోమ లార్వా ఉన్న నీటి నిల్వలుతొలగించి నీటి గుంతలో టిమోఫస్ ద్రావణం పిచికారి చేసితిమి. వైద్య శిబిరము లో లక్ష గౌడము మరియు సీతంపేట రెండు గ్రామాలలో 179 మందిని పరీక్షించి 1 జ్వరము తో ఉన్న వారికి టెస్టులు చేసి. మందులు ఇచ్చితిమి గ్రామంలో ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు కుట్టకుండా,పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరమువున్నట్లైతే పరీక్షలు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ వి వెంకటేశ్వరావు,అనిల్ , పటాన్ సోయల్ సి హెచ్ ఓ వీరేందర్ సూపర్వైజర్లు కృష్ణారావు,నాగేశ్వరావు , వైద్య సిబ్బంద పద్మ పద్మావతి , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

**తల్లాడ,మహా:** కాంగ్రెస్ పార్టీ నేత, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ (వెంకటేశ్వర్లు) జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ కు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి స్వయంగా వెంకట్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, స్వీటు తినిపించారు.



ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫోన్, సోషల్ మీడియా, ప్రత్యక్షంగా, పరోక్షంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీరిచ్చిన స్ఫూర్తితో రాజకీయంగా ముందుకు సాగుతానని, మీ ఆదరాభిమానాలకు అనుగుణంగా నడుచుకుంటూ పనిచేస్తానని పేర్కొన్నారు. అతి త్వరలోనే ప్రజల ముందుకు వచ్చి కార్యక్రమాలు యధావిధిగా చేపడుతానని వెంకట్ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, ఆగస్టు 12 మహా:** మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... పేద ప్రజల పాలిట వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయ నిధి ని మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో సకాలంలో బాధితులకు అందుతున్నట్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయం లో ఉదయం 10.30 గంటలకు మండలం కు చెందిన చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కావునా కార్యకర్తలు, నాయకులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ బాధ్యత కార్యదర్శులదే ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్



**కారేపల్లి,మహా:** పంచాయతీ పరిధిలోని మొక్కల సంరక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శిలదేనని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం జీపీను మంగళవారం ఆయన సందర్శించారు. ఖమ్మం నుండి ఇల్లందు వెళ్ళే మెయిన్ రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటే విధంగా పనులను తక్షణమే ప్రారంభించాలని కార్యదర్శి లోకేశ్వరి ను అదేశించారు. నర్సరీలో ఏపుగా పెరిగి ఉన్న మొక్కల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ నరేందర్ రావు. ఏపీవో కోటేశ్వరరావు. కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కామేపల్లి,ఆగస్టు 12 -మహా:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో నూతనంగా వచ్చిన రేషన్ కార్డులను, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ముచ్చర్ల గ్రామంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు తాహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాంబాబు, డైరెక్టర్ బావ్ సింగ్, కొండాయి గూడెం సొసైటీ అధ్యక్షులు హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

కామేపల్లి, ఆగస్టు 12-మహా జాతీయ గ్రంథాలయ దినోత్సవంను కామేపల్లి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ దినోత్సవ విశిష్టతను పాఠకులు, చందాదారులు,గ్రామస్తు లకు వివరించారు.గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలనికోరారు.అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపిన భాండాగారం గ్రం థాలయం అన్నారు.పుస్తక పఠనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టని మండల వ్యవసాయ శాఖ అధికారి,కామేపల్లి పంచాయతీ స్పెషలాఫీసర్ బి.తారా దేవి అన్నారు.విజ్ఞానంతో పాటు వినోదమును పొందేందుకు గ్రంథాలయాలు వేది కలుగా నిలుస్తాయి అన్నారు.

# వానా బీభత్సం

## పరవళ్ళు తొంగుతున్న చెరువులు.. పొంగిపోర్లుతున్న అలుగులు

- కూసుమంచి మండలంలో అర్ధరాత్రి కుండపోత వర్షం
- 10 సెం.మీటర్ల రికార్డు స్థాయిలో కురిసిన వర్షం..
- అలుగులపై పొంగుపోర్లుతున్న వరద నీరు
- ఉధృతంగా పారుతున్న పాలేరు జలాశయం అలుగు
- రహదారులను దిగ్బంధించిన వరద.. అనేక గ్రామాలకు రాకపోకలకు బంద్
- జలమయమైన వందల ఇండ్లు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలో అర్ధరాత్రి వర్షం బీభత్సం సృష్టించింది. రాత్రి 11గంటలకు ప్రారంభమైన వర్షం.. 1గంట వరకు విరామం లేకుండా కుండపోతగా కురిసింది. దీంతో కూసుమంచి మండలం అతలాకుతలం అయింది. చెరువులు, వాగులు, కుంటలు పొంగిపొర్లాయి. అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అష్ట దిగ్బంధనం జరిగింది. అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఓవరాల్ గా సోమవారం రాత్రి 6గంటల నుంచి మంగళవారం ఉదయం 6గంటల వరకు వర్షపాతం నమోదు చూస్తే మైండ్ బ్లాక్ అయ్యింది. మండల వ్యాప్తంగా 10సెంటీ మీటర్ల వర్షం కురుసినట్లు అధికారులు తెలిపారు. అందులో జీళ్ళచెరువు, చేగొమ్మ, కిష్టాపురం, ముత్యాలగూడెం గ్రామంలో 20సెంటీ మీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు చెబుతున్నారు. రికార్డ్ స్థాయిలో వర్షం నమోదు కావడం ఇదే మొదటి సారి.

### అలుగులు పారుతున్న చెరువులు..

కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల అరుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జీళ్ళచెరువు గ్రామంలోని ఊర చెరువు, కొండలమ్మ చెరువు, చేగొమ్మ పెద్ద చెరువు, కూసుమంచి గంగాదేవి చెరువు, గట్టుసింగారం చెరువు, చౌటపల్లి చెరువు అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ప్రజలు అలుగులకు చేరుకుని సందడి చేశారు.

### రోడ్లన్ని దిగ్బంధనం..

కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో వరద రహదారులపై ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కూసుమంచి-కిష్టాపురం, కూసుమంచి - ముత్యాలగూడెం, జీళ్ళచెరువు- చేగొమ్మ, జీళ్ళచెరువు- కొండాపురం, నర్సింహులగూడెం - కొత్తూరు, నర్సింహులగూడెం- పోచారం, గైగొళ్ళపల్లి- సంధ్యతండా రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు అష్టదిగ్భంధనంలో ఉండిపోయారు.

### జాగ్రత్త చర్యలు చేపట్టిన అధికారులు

కూసుమంచి మండలంలో సోమవారం రాత్రి కుండపోత వర్షం కురవడం, భారీగా వరదలు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో జిల్లా స్థాయి అధికారులు పరిశీలించారు. జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రజలు నీటిలోకి రాకుండా చర్యలు తీసుకున్నారు. ట్రాక్టర్లను, కంపును రోడ్డుకు అడ్డంగా పెట్టి జాగ్రత్తలు తీసుకున్నారు.

### జలమయమైన ఇండ్లు..

కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో వరదలకు ఇండ్లు జలమయమైయ్యాయి. జీళ్ళచెరువు గ్రామంలోని మందుల బజార్, ఎస్సీ కాలనీలో వరదపోటేత్తింది. సుమారు 20కిపైగా ఇండ్లు వరదలో ఉన్నాయి. అర్థరాత్రి సమయంలో స్థానికులు వారిని ఇతర సేఫ్ ప్రాంతానికి తరలించారు. వస్తువులు, బియ్యం, సామాగ్రి, దుస్తులు తడిసి ముద్దైయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.





06
FOLLOW: @ANNTELUGU
13-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పరవళ్ళు తొక్కిన పాలేరు జలాశయం

## రిజర్వాయర్ కు భారీగా వరద.. 10వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో

- 23.5 అడుగులకు చేరిన నీటిమట్టం
- అలుగును పరిశీలించిన జిల్లా అధికారులు..



**కూసుమంచి, మహా:** పాలేరు జలాశయం పరవళ్ళు తొక్కుతోంది. సోమవారం అర్ధరాత్రి కురిసిన వానా బీభత్సవానికి ఎగువ నుంచి పాలేరు జలాశయంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నాయి. ఉర్లుగొండ ఏరు నుంచి, కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం, చౌటపల్లి, గైగొళ్ళపల్లి, కొత్తూరు ఎగువ ప్రాంతం నుంచి 10వేలకు పైగా క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయంకు వచ్చి చేరుతున్నాయి. దీంతో పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాను ప్రస్తుతం 23.5 అడుగులకు చేరుకుంది దీంతో పాలేరు ఉధృతంగా పొంగిపొర్లుతుంది. గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన అతి భారీ వర్షం కారణంగా పాలేరు అలుగు ఉప్పొంగి ప్రవహించి, ఎంత ప్రమాదం సృష్టించిందో అందరికి తెలిసిందే. ఆ తర్వాత ఇప్పుడు ఈ ఏడాది పాలేరు అలుగు పారడం ఇదే మొదటి సారి.

### పాలేరు జలాశయంను పరిశీలించిన జిల్లా అధికారులు

ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయం అలుగు ఉధృతంగా ప్రవహిస్తుండగా, ఆ ప్రవాహాన్ని జిల్లా అధికారులు మంగళవారం పరిశీలించారు. డిప్యూటీ కలెక్టర్ రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు, అగ్రికల్చర్ జిల్లా అధికారి పుల్లయ్య, ఏడీఏ శ్రీనివాస్, ఏఓ రామడుగు వాణి పాలేరు జలాశయం అలుగు ప్రాంతాన్ని పరిశీలించారు. పాలేరు అలుగు వైపు ఎవర్ని అనుమతించోద్దని, అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలని డిప్యూటీ కలెక్టర్ రమేష్ అధికారులకు ఆదేశించారు. ఏ ఒక్క చిన్న సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు, అధికారులకు సెలవులు రద్దు చేయాలని, నిత్యం ప్రజలకు, గ్రామాలకు అందుబాటులో ఉండాలనిసూచించారు.

# ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర సమగ్ర అభివృద్ధికి సత్వరం చర్యలు తీసుకున్నామని అందుకు అవసరమైన నిధులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేయించటం జరిగిందని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ఖమ్మం నగర గాంధీ చౌక్ లో రూ. 12 లక్షలతో గణేష్ టెంపుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. శంకుస్థాపన చేసిన నీరజ మాట్లాడుతూ నగరంలో నాణ్యమైన రహదారుల నిర్మాణానికి సమగ్ర చర్యలు తీసుకున్నామని తెలిపారు. గాంధీ చౌక్ లో రెండు కోట్ల పాతిక లక్షలతో చేపట్టనున్న డ్రైనేజ్, రహదారి నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు 14న శంకుస్థాపన చేయనున్నారని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు అతిధులను ఆలయ సాంప్రదాయ ప్రకారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రి టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, పూజారి భరద్వాజ ,ప్రసాద్, గెల్లా కృష్ణవేణి, పసుమర్తి శివరామ కృష్ణ, బ్రహ్మ, రమేష్ బాబు, కాళ్ళ శ్రీనివాసరావు, కంచపర్తి రమేష్, గొల్ల భాస్కరరావు, మద్ది వెంకట వీరభద్రరావు, అరవపల్లి రమేష్, నరహరి విశేష్ రావు, పెనుగొండ ఈశ్వరరావు, పుల్లూరు రాంబాబు, కడలి పరబ్రహ్మం 36 డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు, దుర్గాప్రసాద్, కృష్ణ, బహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమండలంగా తీర్చిదిద్దిన మహానేత యన్టీఆర్





**దమ్మపేట , మహా :** దమ్మపేట మండలాన్ని ఆనాడు మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో నే ఆదర్శ మండలంగా తీర్చిదిద్ది ,ప్రకటించిన ఘనత మహానేత స్వర్గీయ నందమూరి తారకరామారావు కే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని నాచారం గ్రామంలో జరిగిన యన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నందమూరి తారకరామారావు తనయుడు నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిదులు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ నిరుపేద ,బలుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహా నాయకుడు నందమూరి తారకరామారావు అన్నారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ నిజాయితీగా రాజకీయాలు చేయడం వలన ప్రజల మనస్సును సంపాదించుకోవచ్చనే అంశాన్ని యన్టీఆర్ ద్వారానే నేర్చుకో గలిగామని అన్నారు. నాటి రాజకీయ గురువు నేర్పిన అడుగు జాడల్లోనే నేటికీ నిజాయితీగా రాజకీయం చేయగలుగుతున్నామన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద నివాలి



**ఖమ్మం, మహా :** ఇజ్రాయిల్ సైనిక దాడుల్లో మరణించిన జర్నలిస్టులకు టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఘనంగా నివాలులు అర్పించారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం రాత్రి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ... పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష దాడులను అలాగే ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ ఖండ వల్ల పాలస్తీనాలోని పసిపిల్లలు సైతం మరణిస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి దాడులను ఇజ్రాయిలు నిలుపుదల చేయడం లేదు.పాలస్తీనాను అక్రమించుకోవాలనే యుద్ధ కాంక్షతో యుద్ధం చేస్తోందని వారు విమర్శించారు.

## కారేపల్లిలో సీతారాం ఏచూరి జయంతి



**కారేపల్లి, మహా :** అమరజీవి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతిని మంగళవారం కారేపల్లి లోని భాగం రామనర్సయ్య భవన్‌లో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ నాయకులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కారేపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ సీపీఐ(ఎం), కమ్యూనిస్టు ఉద్యమాన్ని భారతదేశ నలుదిశల విస్తరింపజేసినాడన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయించడంలో కీలక పాత్ర పోషించిన మేధావి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్నా, మోహన్ రావు, కుమార్, కృష్ణ, రాజమల్లు పాల్గొన్నారు.

## దుఃఖంలో తోడుగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్



తిరుమలయపాలెం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. జూలై 16వ తేదీ నుంచి 31వ తేదీ మధ్య మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

## మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీడీవో మల్లీశ్వరి



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచా యతీలు గంగారం లచ్చగూడెం కిష్టారం, బర్లగూడెం, చింతిని చిలక ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీలను సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేశారు చింతొని చలక గ్రామపంచాయతీ పరిధిలోని గుత్తి కోయల ఆవాసమైన సర్వన బోడు గ్రామాన్ని సందర్శించి వారితో నీటి సమస్యలు ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. గంగారం నందు నర్సరీని మరియు ఇంకుడు గుంటలను పరిశీలించారు లచ్చగూడ నందు పల్లె ప్రకృతి వనాన్ని నర్సరీని, చెరువులను పరిశీలించారు కిష్టారం గ్రామానికి సందర్శించి అంగన్వాడి సెంటర్ ని పిల్లలకి భోజన వివరాలను నర్సరీని పరిశీలించారు బర్లగూడెం గూడెం మోట్లగూడెం గ్రామం పరిధిలో రాయపాడు బ్రిడ్జిని పరిశీలించి వరద ప్రవాహాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జక్కుల గణేష్ గాంధీ ఏపీవో కాళంగి శ్రీనివాస్ కార్యదర్శులు కవిత అనిల్ సునీల్ సతీష్, జీవన్ టెక్నికల్ అసిస్టెంట్ భీముడు క్షేత్ర సహాయకులు సత్యనారాయణ సరిత పాల్గొన్నారు.

## పాలేరు అలుగు దగ్గర సెల్ఫీలు నిషేధం



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం దాటి పోవడంతో 24 ఆటోమేటిక్ గేట్లు తెరుచుకొని అలుగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ ప్రాంతంలో సెల్ఫీలను నిషేదిస్తున్నామని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి సూచించారు. మంగళవారం పాలేరు అలుగు ప్రాంతాన్ని పరిశీలించిన ఏసీపీ అలుగు పడుతున్న దృశ్యాలను అక్కడికి వచ్చిన కొందరు సెల్ఫీలు దిగుతున్నారు. సెల్ఫీల దిగుతూ తమ ప్రాణాలు పోగొట్టుకోవద్దని సూచించారు. పాలేరు జలాశయం అలుగు ప్రాంతం అలుగు పారే ప్రాంతాల్లో ప్రమాదకర స్థలాలలో సెల్ఫీలు నిషేధించడం జరిగింది అతిక్రమించిన తో చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిమీద జెండాను ఎగరేయండి: బీజేపీ

**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్రరావు ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు సూచనలతో టూ టౌన్ మండలానికి సంబంధించి హర్ గర్ తిరంగా కార్యక్రమంలో టూ టౌన్ ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను కట్టాలని అలాగే రేపు జరుగుతున్న తిరంగా ర్యాలీ గురించి కూడా రివ్యూ మీటింగ్ చేయడం జరిగింది .



# భాధితులకు భరోసాగా సఖి కేంద్రాలు

**ఖమ్మం, మహా :** సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీ టీమ్, భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా, సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్‌మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను, బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం



అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడుతున్నాయని అన్నారు. హింసకు గురైన మహిళలు, యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు. గృహహింస, వరకట్న వేధింపులు, పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే మహళలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**ఖమ్మం, మహా :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోద పై విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులకు సెలవు మంజూరు సమయంలో పాఠాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల, చదివే విద్యార్థుల పూర్తి వివరాలు ఎఫ్.ఆర్.ఎస్. లో 3 రోజులలో ఎన్ రోల్ చేయాలని అన్నారు. విద్యా శాఖలో ఉపాధ్యాయులకు జారీ చేసిన డిప్యూటేషన్ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం



జిల్లాలో 1600 ప్రభుత్వ పాఠశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు చదువుతుంటే, వీటిలో 237 పాఠశాలల్లో 56 వేల 300 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ 237 పాఠశాలల్లో ఎక్కడా టీచర్ కొరత రాకుండా చూడాలని, సాంక్షన్ పోస్ట్ లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న హెడ్ మాస్టర్ లకు ఎఫ్.ఆర్.ఎస్. లో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎఫ్.ఆర్.ఎస్. 77 శాతం ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. 3 నెలల సమయంలో పని తీరు రివ్యూ చేయడం జరుగుతుందని, మంచి ఫలితాలు రాని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలను 15 రోజుల్లో అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలను నమోదు చేయాలని అన్నారు.

FOLLOW: @ANNTELUGU
13-08-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# జలదిగ్బంధంలో జీళ్ళచెరువు

- అర్ధరాత్రి వరద బీభత్సం..
- పరవళ్ళు తొక్కిన చెరువులు.. చెరువుకు గండి పెట్టిన కాంగ్రెస్ నాయకులు
- రహదారులపై పారుతున్న వరద నీరు.. రాకపోకలు బంద్
- జలమయమైన ఇండ్లు..తీవ్ర ఇబ్బందులు పడిన నిరుపేదలు
- నీటి పాలైన పంటలు.. పంటలను పరిశీలించిన అగ్రికల్చర్ అధికారులు

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో వర్షం అర్ధరాత్రి బీభత్సం సృష్టించింది. సోమవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. రాత్రి 11గంటలకు ప్రారంభమైన అతి భారీ వర్షం రాత్రి ఒంటిగంట వరకు విరామం దంచి కొట్టింది. దీంతో గ్రామంలోని ఊరచెరువు(పెద్ద చెరువు)కు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలుగు పొంగిపోర్లుతుంది. ఎప్పుడూ లేనంతగా సోమవారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఎగువ నుంచి భారీగా వరద చెరువుకు వచ్చి చేరడంతో అతి పెద్ద చెరువు అయిన ఊరు చెరువు అలుగు పొంగిపోర్లుతుంది. దీంతో గ్రామస్థులు అలుగు వద్దకు చేరుకుని తిలకిస్తున్నారు. అయితే ఈ ఏడాదిలో వారం వ్యవధిలో అలుగు పారుతుండటం ఇది రెండవ సారి కావడం గమనర్హం.



## జలదిగ్బంధంలో ఇండ్లు

జీళ్ళచెరువు గ్రామంలో అతి భారీ వర్షం కురవడంతో వరద దాటికి ఇండ్లన్ని జలమయం అయ్యాయి. ముఖ్యంగా మందుల బజార్ లో సుమారు 10ఇండ్లు నీట మునిగాయి. చెరువు నిండి వెనక్కి నేట్టడంతో మందుల బజార్ పూర్తిగా నీటమునిగాయి. దీంతో అర్ధరాత్రి నిరుపేదలు గగ్గొలుపెట్టారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, స్థానిక యువకులు నీటమునిగిన ఇండ్లలో నుంచి స్థానికులను బయటకు సేఫ్ ప్లేస్ కు తరలించారు. బట్టలు, బియ్యం, సామాగ్రి మొత్తం నీటమునిగాయి. అలాగే ఎస్సీ కాలనీలో ఎగువ నుంచి వచ్చే వరద ఎస్సీ కాలనీలోకి రావడంతో సుమారు 10ఇండ్లు పూర్తిగా జలమైయ్యాయి. వారంతా రేయ్యం భవళ్ళు నీళ్ళు ఎత్తిపోసుకున్నారు. అలాగే వంద్రంగి బజార్ లో రెండు ఇండ్లు నీట మునిగాయి. గ్రామంలో మొత్తం 40 ఇండ్ల వరకు నీట మునిగాయి.

## ఉదృతంగా ప్రవహిస్తున్న అలుగులు.. రాకపోకలు బంద్

జీళ్ళచెరువు గ్రామంలో ఊరచెరువు, కొండలమ్మ చెరువు అలుగు పై వరదనీరు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో జీళ్ళచెరువు -చేగొమ్మ, జీళ్ళచెరువు- కొండాపురం రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పంచాయతీ కార్యదర్శి రాజేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగు ప్రాంతంలో ప్రజలు ఎవరు రోడ్డు దాటకుండా తమ సిబ్బందిని ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు రోడ్డు దాటకుండా పంచాయతీ ట్రాక్టర్లను అడ్డుగా ఏర్పాటు చేశారు. పోలీసులు, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షణ చేశారు.

## చెరువుకు గండి పెట్టిన ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు

ఎగువ నుంచి భారీగా వరద జీళ్ళచెరువు ఊరచెరువుకు వస్తుండటంతో కట్ట తెగే అవకాశం ఏర్పడింది. చెరువు కట్టను కాపాడేందుకు గాను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరిక మేరకు ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో అలుగు సమీపంలో కట్టకు గండిపెట్టి నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో నీటి ఉధృతి తగ్గుముఖం పట్టింది. ఇరిగేషన్ డీఈ రత్నకుమారి, ఎంపీడీవో రామచంద్రరావు చెరువును పరిశీలించారు.

## గ్రామంలో నిల్వ ఉన్న నీటిని తొలగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గ్రామంలో ఆయా కాలనీలో నిల్వ ఉన్న వరద నీటిని జేసీబీ సహాయంతో పూడిక తీసీ నిల్వ ఉన్న నీటిని తొలగించారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పూడిక తీశారు.



## జలమయమైన పంటపోలాలు..

జీళ్ళచెరువు గ్రామంలోని రెండు చెరువుల అలుగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పంట పోలాలు నీట మునిగాయి. రెండు చెరువులు కిందా సుమారు 100 ఎకరాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు చేబుతున్నారు. జలమయమైన పంటపోలాలను అగ్రికల్చర్ జిల్లా అధికారి పుల్లయ్య, ఏడీఏ శ్రీనివాస్, ఏఓ రామడుగు వాణి, ఏఈవో రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. రైతులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.



# 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం, మహా:** భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో ఎక్కడా ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు లతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం, రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24x7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు.

# ప్రతి ఇంటిమీద జెండాను ఎగరేయండి: బీజేపీ



**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్రావు ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు సూచనలతో టూ టౌన్ మండలానికి సంబంధించి హర్ గర్ తిరంగా కార్యక్రమంలో టూ టౌన్ ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను కట్టాలని అలాగే రేపు జరుగుతున్న తిరంగా ర్యాలీ గురించి కూడా రివ్యూ మీటింగ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేకల నాగేంద్ర 58వ డివిజన్ కాంటిస్టేడ్ కార్పొరేటర్ , ఉపాధ్యక్షులు వెంకట్, సీనియర్ నాయకులు తొడుపునూరి రవీందర్, 53వ డివిజన్, జిల్లా నాయకులు నక్కల రవి గౌడ్ 51 డివిజన్ కంటిస్టేడ్ కార్పొరేటర్, బోయినపల్లి సురేష్ గౌడ్ 55 వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్, జ్యోతుల, యుగెంధర్ నాయుడు 10 వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్, జిల్లెల్ల నాగరాజు 54 వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్, మహేందర్ సింగ్ 50 వ డివిజన్ కంటిస్టేడ్ కార్పొరేటర్, 57 వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ రుద్రగాని మాధవ్ గౌడ్, సీనియర్ నాయకులు దొడ్డపునేని అప్పారావు, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.